MAY 2023 **U/ID 30781/ULB4A**

Time : Three hours Maximum : 75 marks

PART A — (10 × 2 = 20 marks)

I. క్రింది వానిలో పదింటికి 30 పదాల్లో సమాధానాలు రాయండి.

1. వరవిక్రయ నాటకంలో ఎన్ని అంకాలు ఉన్నాయి?

2. వరవిక్రయ నాటకంలో పెళ్లికుమార్తెల తండ్రి పేరు ఏమిటి?

3. బావిలో పడి ఆత్మార్పణ చేసుకున్నది ఎవరు, ఎందుకు?

4. వరవిక్రయ నాటకంలో విధివంచిత అయిన స్త్రీ పాత్ర ఏది?

5. లింగరాజు బసవరాజుకు కళ్ళు తెరిపించిన మహిళ ఎవరు?

6. వరవిక్రయం అంటే అర్థం ఏమిటి?

7. వెట్టిబుట్టల వెంగళప్ప ఎవరు?

8. వరవిక్రయం నాటకంలో దళారి పాత్రలు ఏవి?

9. వరవిక్రయం నాటకంలోని పేరుమోసిన వడ్డీ వ్యాపారి ఎవరు?

10. 'కాళ్ళకూరి' వరవిక్రయ నాటకాన్ని ఎవరి ప్రేరణతో రాశారు.

11. ఆత్మహత్యకు పాల్పడబోయే ముందు కాళింది ఏవిధంగా అనుకొంది?

12. ఘంటయ్య ఎవరు, అతని వృత్తి ఏమి?

PART B — ($5 \times 5 = 25$ marks)

II. క్రింది వానిలో ఐదింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.

13. ఫీజుముట్టు వరకు ప్లీడరు పిశాచమే.

14. సవతి తల్లియో మేలు నిశ్చయముగాను.

15. నమాంస విక్రయము తగున్.

16. కాపురంబు సేయుచున్నది కట్నంపు జేడినేడు.

17. భాగ్యము పెరుగుటకు బహుప్రజ్ఞలు కావలెను.

18. ఈనాడు పుట్టిన ఠీలగాదు దీనికేల గోల

19. పుట్టునెడ నప్పటికి గావి పుట్టదప్పు.

PART C — (3 × 10 = 30 marks)

III. క్రింది వానిలో మూడింటికి 500 పదాలలో సమాధానాలు రాయండి. 24 వ ప్రశ్న తప్పనిసరి.

20. 'వరవిక్రయం' నాటకనామౌచిత్యాన్ని పేర్కొనండి.

21. 'వరవిక్రయం' లో ప్రతిబింబించిన ఆనాటి సాంఘిక పరిస్థితులు విశ్లేషించండి.

22. 'వరవిక్రయం' లోని పాత్ర చిత్రణను పేర్కొనండి.

23. 'వరవిక్రయం' ద్వారా కవి అం దించిన సందేశాన్ని వివరించండి.

24. (a) గ్రంథాలయ స్థాపన కోరుతూ జిల్లా గ్రంథాలయ అధికారికి లేఖ రాయండి.

లేదా

(b) నీకు నచ్చిన పుస్తకాలు పంపవలసిందిగా ప్రచురణ కర్తకు లేఖ రాయండి.

———————